తల్లిదండ్రులకు పాదపూజ

పూజలు చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఏప్రిల్ 12 : నిర్మల్ జిల్లా భైంసాలోని వేదం తపోవన్ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ అమ్మతనంలోని కమ్మదనానికి ఎంత ఇచ్చిన రుణం తీర్చుకునే పరిస్థితి ఉండదని తల్లుల పాదపూజతో వారి సేవలో తరించి వారిని గౌరవించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రమేశ్, చిన్నారెడ్డి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

14న సీపీఐ జిల్లా కమిటీ సమావేశం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 12 : నిర్మల్‌లో ఈ నెల 14వ తేదీన సీపీఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, పార్టీ కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని వివరించారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

తానూర్, ఏప్రిల్ 12 : నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెల్‌తరోడ గ్రామంలోని గాగ్‌లేకర్ బాబుకు చెందిన ఆవు శుక్రవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ స్తంభం వద్ద ఉన్న సపోర్టు తీగకు ఆవు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆవుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

తోకల శ్రీనివాస్‌కు సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ చంద్రమోహన్

సారంగాపూర్, ఏప్రిల్ 12 : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన తోకల శ్రీనివాస్ స్థానిక పెట్రోల్ బంక్ వద్ద సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆ దారిలో వెళ్తున్న దేవీతండాకు చెందిన జాదవ్ హీరాలాల్‌కు సెల్‌ఫోన్ దొరికింది. ఎస్ఐ చంద్రమోహన్‌కు ఫోన్ అందజేశారు. వివరాలు తెలుసుకొని బాధితుడు శ్రీనివాస్‌కు శుక్రవారం సెల్‌ఫోన్ అప్పగించారు. దొరికిన సెల్‌ఫోన్‌ను అందించిన హీరాలాల్‌ను పోలీసులు అభినందించారు.

కారు బోల్తా : తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురైన కారు

దస్తురాబాద్, ఏప్రిల్ 12 : దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామ శివారులోని వాగువద్ద శుక్రవారం ఉదయం పందులు అడ్డురావడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామానికి చెందిన తుమ్రం సోమేశ్వర్ గురువారం రేవోజిపేట గ్రామంలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. శుక్రవారం తన స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా మార్గమధ్యంలో పందులు అడ్డురావడంతో బుట్టాపూర్ గ్రామ శివారులోని వాగు వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతనికి, తన కుమారుడి స్వల్ప గాయాలతో బయటపడడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు వారిని దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నోవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

ముంబ్యాలా: 91827 77676, తెలంగాణ: 91827 77679

ఖమ్మం: 91827 77671, 91827 77677

పాత భవనంలో కొనసాగుతున్న పంచాయతీ కార్యాలయం

నిర్మాణం పూర్తయిన పంచాయతీ భవనం

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం ఎప్పుడో..?

బోథ్, ఏప్రిల్ 12: బోథ్ మండలం బాబెర గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి అధికారులు అరకొర వసతులతో కూడిన భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం భవనాలు లేని పంచాయతీలకు కొత్తవి మంజూరు చేసింది. రూ.13 లక్షలతో భవనాన్ని పూర్తి చేశారు. అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళ లకు సర్టిఫికెట్లు పంపిణీ

మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎల్‌డీఎం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 12 : నిర్మల్‌లో స్వయం ఉపాధి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం ఎల్‌డీఎం చంద్రశేఖర్ సర్టిఫికెట్లు అందజేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఇటీవల మహిళలకు సబ్బుల, డిటర్జెంట్, ఫినాయిల్, క్లీనర్ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణలు ఉపయోగపడుతాయని తెలిపారు, కార్యక్రమంలో పీడీ సుభాష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జైనథ్, ఏప్రిల్ 12 : భోరజ్, గిమ్మ, పెండల్‌వాడ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అదనపు అసిస్టెంట్ ఇంజినీర్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఇచ్చోడ, ఏప్రిల్ 12 : 33/11 కేవీ ఇచ్చోడ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చోడ నర్సాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 12: ఆదిలాబాద్ మండలం బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి సబ్ స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

బోథ్, ఏప్రిల్ 12 : మండలంలోని బోథ్, పొచ్చెర సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

భైంసా, ఏప్రిల్, 12 : పట్టణంలో శనివారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఆదిత్య పేర్కొన్నారు.

పట్టణంలోని నిర్మల్ రోడ్డు, రాహుల్ నగర్, సంతోషిమాతనగర్, పిప్రికాలనీ, పులేనగర్, వినాయక్‌నగర్, ఓవైసీ నగర్, రాజీవ్ నగర్, మోమినామ్ గల్లి, బస్టాండ్ ఏరియాలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

దస్తురాబాద్, ఏప్రిల్ 12 : ఖానాపూర్, కడెం, బెల్లాల్, దస్తురాబాద్, బుట్టాపూర్, పెంబి 33 కేవీ సబ్‌స్టేషన్లలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఖానాపూర్ ఇన్‌చార్జి ఏడీఏ కేశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విని యోగదారులు సహకరించాలని కోరారు.

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 12 : నిర్మల్‌లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విశ్వనాథ్ పేట్, సోఫినగర్ 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విశ్వనాథ్ పేట్‌లో, 8 నుంచి 11 గంటల వరకు సోఫినగర్‌లో విద్యుత్ సరఫరా నిలిచి పోతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే పట్టణంలోని సోఫినగర్, ఆదర్శనగర్, శ్రీనగర్, మంచిర్యాల చౌరస్తా, తదితర కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

సోన్, ఏప్రిల్12 : నిర్మల్ మండలం అక్కాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల కొండాపూర్, రత్నాపూర్ కాండ్లి, సెయింట్ థామస్ స్కూల్ ఏరియా, బృందావన్ కాలనీలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నిర్మల్ రూరల్ ఏఈ కిశోర్‌కుమార్ తెలిపారు. విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 12 : రైతులు ఆర్థికంగా నష్టపోకుండా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్య సిబ్బంది అన్నారు. శుక్రవారం కేశవపట్నం గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శేఖర్, దేవ్‌రావ్, రైతులు పాల్గొన్నారు.

మాన్కాపూర్‌లో అభా సర్వే

నార్నూర్, ఏప్రిల్ 12 : అభా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాన్కాపూర్ గ్రామంలో నార్నూర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గిరిజనుల వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

16 లోగా ఫరీక్ష ఫీజు చెల్లించాలి

జైనథ్, ఏప్రిల్ 12 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని రెండో, నాలుగో, ఆరో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు మే 6వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని యూనివర్సిటీ పరీక్ష నియంత్రణాధికారి నర్సింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమల దేవి, బేల కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 12: స్టేట్ టీచర్స్ యూనియన్, జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ భవన్‌లో ఈ నెల 14వ తేదీన సంఘ కార్యకర్తలకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత్‌రెడ్డి, సదానందం గౌడ్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

కాలువలో జారిపడి వ్యక్తి మృతి

ఎదులాపురం, ఏప్రిల్ 12 : పట్టణంలోని సాత్నాల పాత క్వార్టర్స్ సమీపంలోని మురుగు కాలువలో ఓ వ్యక్తి జారిపడి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సంచార జాతికి చెందిన చౌహాన్ సంతోష్(40) కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారి పడ్డారు. బురదలో కూరుకుపోవడంతో బయటకు రాలేక అందులోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్ఐ నారాయణ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శబరిమల దర్శనానికి వెళ్లిన నిర్మల్ వాసి మృతి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 12: నిర్మల్ పట్టణంలోని చింతకుంట వాడకు చెందిన తమ్మరాశి రాజన్న కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప దర్శనానికి వెళ్లి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తమ్మరాశి రాజన్న అయ్యప్ప స్వామి దర్శనానికి గాను శబరిమలకు వెళ్లారు. శుక్రవారం చిన్న పాదం వద్ద నడుస్తుండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతదేహం అర్ధరాత్రి వరకు చేరుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజన్న మృతి పట్ల అయ్యప్ప భక్తులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు.

నగదు పట్టివేత

లోకేశ్వరం, ఏప్రిల్, 12: లోకేశ్వరంలోని జూనియర్ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రాయాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన నగేశ్ వద్ద రూ. 90 వేల నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ కోసాన రాజు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు, నాయకులు

తాంసి, ఏప్రిల్ 12 : బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సమక్షంలో మండలంలోని గోట్కురి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు భగవాన్లు, రోహిత్ స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రతి కార్యకర్తను తను ఆదుకుంటానని వెల్లడించారు. రానున్న రోజుల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జడ్పీటీసీల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారిని గెలిపించుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో నడువాలి

పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 12 : భక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం సాలేవాడ(బీ) గ్రామంలో నిర్మించిన హనుమాన్ మందిరంలో ఎంపీపీ పంద్ర జైపంత్‌రావ్‌తో కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్, జిల్లా సార్‌మేడి దుర్గు పటేల్, మెస్రం శేఖర్‌బాబు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్ చెక్‌పోస్టు తనిఖీ

ఘన్‌పూర్ చెక్‌పోస్ట్‌లో వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

బోథ్, ఏప్రిల్ 12 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ఘన్‌పూర్ అంతరాష్ట్ర చెక్‌పోస్టును శుక్రవారం ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తనిఖీ చేశారు. రికార్డులు, రిజిష్టర్లు పరిశీలించారు. వచ్చిపోయే వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి వాహనం వివరాలు నమోదు చేయాలన్నారు. అంతకుముందు బోథ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బోథ్ సీఐ రమేశ్, ఎస్ఐ రాము, ఏఎస్ఐ గంగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రంగారావ్, మోహన్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు అందిస్తాం

శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి

జైనథ్, ఏప్రిల్ 12 : సొంగ్వి(కే), సొంగ్వి న్యూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి సకాలంలో తాగునీరు అందిస్తామని సొంగ్వి(కే) మాజీ సర్పంచ్ తీపిరెడ్డి విఠల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామస్తుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన స్వచ్ఛ శుద్ధజల కేంద్రమైన బాల వికాస్ కేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బాల వికాసా ప్రతినిధి ప్రసున్ రెడ్డి, గ్రామ పెద్దలు గలెన్న చిన్నబాపు, బొల్ల అశోక్, సామలింగారెడ్డి, పురుషోత్తం రెడ్డి, అభిలాష్, బొంత సాయి, ఉపసర్పంచ్ దేవీదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 12 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం యువతకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పాటల ద్వారా వివరించారు. అలాగే నవఓటర్లు, అర్హులైన వారు రాబోయే లోకసభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అప్పుడే వందశాతం పోలింగ్ నమోదు అవుతుందని పాటల్లో తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

వార్డుల్లో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పర్యటన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 12 : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో అధికారుల బృందం పర్యటించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఖానాపూర్, సుందరయ్య నగర్, శ్రీరాంకాలనీ, ఇందిరా నగర్, శాంతినగర్ కాలనీలో ఆయనపర్యటించారు. చేతి పంపులను మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించారు.

వామపక్షాల సదస్సును జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్

ఎదులాపురం, ఏప్రిల్ 12 : ఆదిలాబాద్‌లోని బీసీ సంఘ భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ రక్షణకు నిర్వహించే ఈ సదస్సుకు సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారు రవికుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేణి శంకర్, సీపీఎం మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, న్యూడెమెక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్ హాజరవుతున్నందున వామపక్షాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అరుణ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు జగన్‌సింగ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకట్ నారాయణ, వామపక్షాల నాయకులు దత్తాత్రి, గణేశ్, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న పాల్గొన్నారు.

క్షతగాత్రుల సామగ్రి అప్పగించిన కానిస్టేబుల్

ఎదులాపురం, ఏప్రిల్ 12 : జాతీయ రహదారిపై రాంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన క్షతగాత్రులకు చెందిన సామగ్రిని రిమ్స్ ఔట్‌పోస్ట్ కానిస్టేబుల్ వెంకట్ వారికి అప్పగించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన ఎయిర్‌పోర్స్ మాజీ ఉద్యోగితో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం కోసం రిమ్స్‌కు తరలించారు. రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన కారులోనే వారి సామాన్లు ఉండపోవడంతో కానిస్టేబుల్ వెంకట్ వాటిని సేకరించి యజమానులకు రిమ్స్‌లో అప్పగించారు.

సామగ్రిని అప్పగిస్తున్న కానిస్టేబుల్ వెంకట్

ఓటు హక్కు వినియోగించుకోవాలి

నర్సాపూర్(జీ), ఏప్రిల్ 12 : ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ అమర్‌కుమార్‌శర్మ, ఎస్ఐ మునిగెల హన్మాండ్లు అన్నారు. నర్సాపూర్(జీ) గ్రామంలో ఎస్ఐ హన్మాండ్లు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో కైలాస్‌చందు, సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ సీఎం రెడ్డి, ఉపేందర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న కేంద్రబలగాలు, పోలీసులు

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

కుంటాల, ఏప్రిల్, 12 : ఓలా నుంచి మెదన్‌పూర్ మార్గమధ్యంలో వ్యవసాయ పనులకు వినియోగిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కుడివైపు చెట్టుకు ఢీ కొనగా డ్రైవర్ రాజు (40) ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీ వాసర సరస్వతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

కుంటాల, ఏప్రిల్ 12: ఓలాలో శ్రీ వాసర సరస్వతి శిశు మందిర్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చేతుల మీదుగా నూతన భవన ప్రారంభోత్సవం, సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లోలం గజానంద్, ఓలా ఎంపీటీసీ కట్ట రవి, నాయకులు, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్‌లు, పోషకులు పాల్గొన్నారు.

సకాలంలో బియ్యం అందించాలి

కుంటాల, ఏప్రిల్ 12 : వానకాలం సీజన్‌లో సేకరించిన బియ్యాన్ని మిల్లర్లు సకాలంలో అందించాలని నిర్మల్ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కుంటాల మండలం అర్లీ గ్రామంలో గల రైస్ మిల్లును తనిఖీ చేశారు. మిల్లర్ యజమాని మురళి, సిబ్బంది ఉన్నారు.

రైస్‌మిల్లును తనిఖీ చేస్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్

వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 12: వేసవి దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీవో విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం కొరిటికల్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఉదయం సమయంలో త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏపీవో శివాజీ, సిబ్బంది ఉన్నారు.

ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 12: ఫేస్‌బుక్‌లో ఆర్యపుత్ర అనే ఐడితో అంబేద్కర్‌పై అనుచిత పోస్టులు పెట్ట